

శ్రీ విఠల్ & శైలం రాజ్‌కుమార్ ఫిలింస్
సత్యా మూవీస్ వారి
సమర్పించు
రిక్షారాముడు
(ఈస్ట్‌మన్ కలర్)
స్క్రీన్‌ప్లే
R.M. వీరప్పన్
దర్శకత్వం
M. కృష్ణన్
నిర్మాతలు
M.C.K. గోపాలస్వామి, B విఠలాచార్య
అన్నపూర్ణ రిలీజ్

నటీనటులు :

ఎం. జి. రామచంద్రన్ పద్మిని

సుందరరాజన్ మంజుల

మనోహర్, అశోకన్ జ్యోతిలక్ష్మి

రామదాసు, చో జయకుమారి

తంగై శ్రీనివాసన్

★

స్క్రీన్ ప్లే : ఆర్.ఎం. వీరప్పన్ — దర్శకత్వం : ఎం. కృష్ణన్

నిర్మాతలు : ఎం. సి. కె. గోపాలస్వామి, బి. విఠలాచార్య.

— అన్నపూర్ణ రిలీజ్ —

కథా సంగ్రహం

ఇది కేవలమూ ఒక రిక్షావాని జీవిత చరిత్రేకాదు! అతడు—

పట్టభద్రుడైన ఒక విద్యార్థి మనోభావానికీ, మహదాశయానికీ రూపకల్పన!

ఎన్నో ఏళ్లుగా మనలో గూడుకట్టుకుంటూ వస్తున్న అగ్రకులం, హీనకులం అనే బేధభావాలను నిర్మూలింప చేయాలంటున్న ఈ రోజుల్లో చదువుకొన్నవారూ, చదువుకోనివారూ అనే బేధభావం ఇప్పుడు ప్రబలుతూంది!

బుద్ధిబలం, శక్తిసంపన్నత ఒకటి కావాలి! విద్యావంతులూ, కష్టించి పనిచేసేవారూ సమంగానే గౌరవింపబడాలి! ఇదే విద్యావంతుడైన రాముని లక్ష్యం! ఈ లక్ష్యసిద్ధికోసమే అతడు "రిక్షారాముడు"గా మారాడు.

ఒక న్యాయవాదితోనే న్యాయం వాదించాడు!
ఒక న్యాయమూర్తినే ప్రసన్నుణ్ణి చేసుకున్నాడు!
వీధుల్లో తిరిగి అన్నం అమ్ముకుని జీవించే ఒక అభాగినిని ఆదరించాడు.

ఒక కాలేజీపిల్ల చెలిమి చేశాడు!

....పైవారందర్నీ పరిమార్చాలనుకున్న పెద్దమనిషి రాజారామ్‌తో కలియపడ్డాడు. ఆ తలపడ్డంలోనే అతడనేక చిత్ర విచిత్ర సంఘటనల నెదుర్కొన్నాడు! వాటి వెనుక దాగివున్న రహస్యాలను కనుగొన్నాడు! కొత్త దనంకల కథ తయారైంది!

ఆ కథ ఏమిటి అని ప్రశ్నిస్తే 'రిక్షారాముడు' చిత్రమే తగు జవాబిస్తుంది!

— పాటలు —

పాట 1

రచన : రాజశ్రీ
పాడినవారు : టి. యం. సౌందరరాజన్

అది దుర్మార్గుల నవ్వు-అహంకారపు నవ్వు
ఇది తీయని పెదవుల్లో చల్లని నవ్వు -
దారుణం బూటకం గెలువదెప్పుడూ-ఇల
నిప్పులాంటి నిజము గెలిచి తీరునెప్పుడూ॥

మనసు విరిసి నవ్వువాడు మనిషి తల్లీ-పరుల
కడుపుకొట్టి నవ్వువాడు పశువు చెల్లీ -
మనిషినేటి ముసుగునా పశువులున్న ధరణిలో
నీతినిజం ధర్మగుణం-నీటిపైన రాతలే!

న్యాయమన్న విలువలేని పాతపాఠమా - అది
కలిమిలేని పేదలకు బద్ధవైరమా
ధర్మజనని బిడ్డలే-తల్లికనులు కప్పెనే
సుజనులెల్ల మూగలోయి తలలువాపక తప్పదా!

ఘోరమైన ద్రోహబుద్ధి మాయుటెప్పుడో-ఇక
సర్వజగతి హాయిగా-ఉండుటెప్పుడో
అన్యాయం అడ్డునా-నీతి నిలుప సాగనా
మోసగాళ్ళ మోసాలకు మూలము ఛేదించనా?

పాట 2

రచన : రాజశ్రీ
పాడినవారు : పి. సుశీల, ఎల్. ఆర్. ఈశ్వరి బృందం

ఒయ్యారి భామల అందం పూలకు సాటి
అది మోహనమో-రాగ సాగరమో!
నేటి లోకం అంతా చక్కని చుక్కల కైవశమో!

అలనాడు స్త్రీజాతి కనుసైగలో-
నూరారు ప్రభులెందరో మారిరే -
మైమరచి ప్రేమించి మనసిచ్చిరే -
జగమంత చెలివాడిని గడిపేరులే -
చెలి నీవు నాతోడు అనుకుంటినీ -
నీ మనసు నా మనసు ఒకటంటినే

మురిపాల పూబాల రమ్మన్నదీ -
చెలి మనసు నీకేను ఇమ్మన్నదీ-!

మలయానిలము వీచె ఒక వ్యక్తికోసమా -
రావాలీ నువ్వే కావాలీ !
వెన్నెల చిందె జాబిల్లీ ఒక వ్యక్తికోసమా -
రావాలీ నువ్వే కావాలీ !
మేఘం వర్షం కురిసేది ఒక వ్యక్తికోసమా -
రావాలీ నువ్వే కావాలీ !
దేవుడు అందం సృష్టించింది ఒక వ్యక్తికోసమా -
రావాలీ నువ్వే కావాలీ !

(సాకీ) చెక్కిన శిల్పములో చక్కని రూపం
విరబూసీ యౌవనం నిండివున్న అందం
నిండు సభా సముఖాన నడయాడు వేళ
పరులను నశింపజేసి తానుకూడ నశించునే
స్త్రీలోకం గర్వించేటి చక్కనిచుక్క
నీ అందంలో ఒక మోజుందీ-కాని
బిడియం వినయం అణకువ కలిగివుండాలి !

పాట 3 రచన : రాజశ్రీ

పాడినవారు : టి. యం. సౌందరరాజన్ & పి. సుశీల

బంగారు దీపాల రథమందు
బంగారు కలలాగ-వచ్చా-నిలిచా-ఇచట
నా కన్నె మనసంత కానుకగా ఊరించి
ఇచ్చా-నీకీ-అచట ఆశల సుమపల్లవి
కనువిందగు నందనమిదె-పాలపొంగుల వలపుల ఝరీ
పలుకేరాగం-తలపేనాదం !

ఒయ్యారి మోహం మధురాల బంధం-మురిపించు స్నేహం
చెలికాని వేదం !
నీ చిలిపిమాట-నా వెలుగుబాట కోరికలతోట-సౌఖ్యములకోట
తలపే తరగని సుఖం-ఇది మరవని మానవనిజం
కన్నెతలపులే కోరనివరం-మనసూ వయసూ విరిసేతరుణం
పిలిచేవిధం స్వయంవరం-మురిసే మనం క్షణం క్షణం
రారాదా-అందుకోరాదా-నీవేకదా జగం జగం
నాలో చెలి సగంసగం అందాలు నాకు బంధాలు
కులికే వలపులకల ఇది తీయని పిలుపులవల
ఎడలాగెనుతేనెసెలయల-నిరతంమధురం-ఇదియేప్రణయం

పరులాలిటె నరాసరి-పాడే పదం ముఖాముఖి
స్వర్గమ్మో-ఇది-స్వర్గమ్మో !

పూవులస్వరం ఇదో ఇదో-తుమ్మెద రవం అదో అదో
ఏదేదో నాలో సిగ్గమ్మో !
మెరిసెను మోజుల కథ-లోన కదలెను ఊహలసుధ
హృదలేముడవదుకడ-కదిలే కరిగే మధురం మదినే!

పాట 4 రచన : రాజశ్రీ

పాడినవారు : టి. యం. సౌందరరాజన్

అనురాగం చిందే కడలి !
ఊరించే ఈ చలిగాలి !
కథలు కలిపే మానసమా !
కనులు కలిసే ఈ క్షణమా !

రసభావాలు కురిసేను చెలిసైగలు!
రసదీపాల మెరిసేను నా ఆశలు!
పొంగు కెరటాల నోడించు చెలి చిందులు !
నా మనమందు కురిపించె విరిజల్లులు!

పైటకొంగేమో మురిపించి పలుకాడెను!
ఎద పులకించి పరువాలు కదలాడెను!
కన్నెమనసేమో గారాల నడిచేసెను!
సిగ్గుతెరదించ రాగాలు వెనుకాడెను॥

కోరి జతకోర లోలోన తలపోసెనో!
నను పుడికించి కవ్వించ తలపోసెనో!
తన కులుకంత వలవేయ తలపోసెనో!
ఎద రవళించి సవరించి తలపోసెనో!

పాట 5 రచన : రాజశ్రీ

పాడినవారు : టి. యం. సౌందరరాజన్ & పి. సుశీల

అతడు : కొండపక్క తోటలో-కూనమ్రి చెట్టుంది!
కూనమ్రి చెట్టుక్రింద-లేడిపిల్ల నిలుచుంది !
ఒడుపుచూసి వలవేస్తే-లేడిపిల్లచిక్కుతుంది-అడు
బొమ్మ బొరుసన్నునా-మన పాచిక పారేను
గడసరి చిందులాడు-వయ్యారిదాన-నేటి
కథ తెలిసే నడయాడు సింగారీమైనా !

ఆమె : ఆటలు గిరిగీసి అందాలా మాటేసి
నాటకమాడేవు చిట్టిమామయ్యా-చెయ్యి
అందించి పిలిచేవు - గట్టి మామయ్యా
బొమ్మ బొరుసవును - మన పాచిక పారేను
తలపడి ముందుకురుకు చిలిపిమావయ్యా-నేను
ఈడు జోడు తోడు నీకు మంచి మావయ్యా!

అతడు : కన్నులె కలుపుటకూ-కన్నెమనసు గెలుచుటకూ
దొంగవని పిలిచేరు కారణమేంది?
కట్టుకథ కాదు ఇది నిజమే చూస్తావేంది?

ఆమె : అద్దరాతిరి పరులు చూడని సమయం-అతి
రహస్యాలు జరుపుటకా పేరుపెట్టారు-ఆ
గాఢ్యాంగం బాటకమని ముద్దరేశారు!

అతడు : ఎక్కువ పిల్లలతో ఎంతెంతో బాధపడి
పేదలు ఉన్నారె దిక్కు తెలియక-ఆ
వేదనలు తీరువిధం తెలుపునాకిక!

ఆమె : లెక్కగా ఒకరిద్దరు బిడ్డలు పుట్టిన మీద
పడకింటికి తాళమేసి మూసిపెట్టాలి-పిల్ల
లెదుగుటకు కూడు గుడ్డ చేర్చిపెట్టాలి!

సాంకేతిక నిపుణులు :

మాటలు, పాటలు :	రాజశ్రీ
సంగీతం :	ఎం. ఎస్. విశ్వనాథం, రామమూర్తి
కళ :	ఎస్. కృష్ణారావు
ఛాయ :	వి. రామమూర్తి
నృత్యం :	చోప్రా, జయరాం
కూర్పు :	గోవిందస్వామి
స్టంట్స్ :	శ్యామసుందర్
పబ్లిసిటీ డిజైన్స్ :	గంగాధర్
ప్రెస్ రిలేషన్ :	గోటేటి శ్రీరామారావు
పబ్లిసిటీ :	అన్నపూర్ణ ఎడ్వర్‌టైజర్స్
లేబొరేటరీ :	జెమినీ కలర్ లేబొరేటరీ
స్టూడియో :	వాహిని-సత్య

శ్రీ పద్మనాభ, విజయవాడ-3.